ప్రజాశక్తి
సోమవారం 11 నవంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



రహదారి అస్తవ్యస్తం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని పొట్లూరు నుంచి పాజర్ల వెళ్లే రహదారి అత్యంత ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు మొత్తం గుంటలు పడటం వల్ల ప్రయాణికులు, వాహనచోదకులు, గ్రామస్తులు, రైతులు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. తరచూ వాహనచోదకులు ప్రమాదాల భారినప డుతున్నారు. సంబంధిత అధికారులు రోడ్డును పరిశీలించి రోడ్డు పూర్తి చేయాలని పొట్లూరు పాజర్ల వాహనదారులు ప్రయాణికులు ప్రజలు కోరుకుంటున్నారు

పోట్లూరు నుంచి పాజర్ల వెళ్లే రహదారి గతుకుల మయంగా ఉన్న దృశ్యం

సింగిల్ విండో విధానంలో
భవన నిర్మాణ పనులకు అనుమతులు

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపాలిటీలలో బిల్డింగ్ పర్మిషన్లు, లే అవుట్ అనుమతులు సింగిల్ విండో ద్వారా మంజూరు చేయడానికి చర్యలు తీసుకున్నామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఆదివారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బిల్డింగ్ నిర్మాణ అనుమతులు, లేఔట్ అనుమతులు మంజూరు చేయడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారుల తో,లైసెన్స్ సర్వేయర్లు,, బిల్డర్స్ తో సమావేశం నిర్వహించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో బిల్డింగ్ నిర్మాణ అనుమతులు 5 అంతస్తుల వరకు లైసెన్స్ సర్వేయర్ల ద్వారా చేయించుకోవచ్చు అన్నారు. నగరంలో లైసెన్స్ సర్వేర్లతో బిల్డర్లతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, డి.టి.సి.పి. విద్యులత నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పొంగూరు నారాయణ

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు

కంటైనర్ టెర్మినల్ సాధనకోసం ఉద్యమం : సిపిఎం

ప్రజాశక్తి -ముత్తుకూరు

కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ సాధనకు సిపిఎం నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం సిపిఎం ముత్తుకూరు మండల 6వ మహాసభ ముత్తుకూరులోని శ్రామిక భవనంలో జరిగింది. ఈ మహాసభ కి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం మోహన్ రావు, గోగుల శ్రీనివాసులు పాల్గొన్నారు. మహాసభ ప్రారంభ సూచికగా సిపిఎం సీనియర్ నాయకులు నక్క రాధయ్య జెండా ఆవిష్కరణ చేశారు. కామ్రేడ్ పటాన్ నజీర్ బాషా చిత్ర పటానికి పూలమాలలు నివాళి అర్పించారు. ఆయన కుటుంబానికి సంతాపం ప్రకటించారు. కామ్రేడ్ నక్క శ్యాం ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేశారు. కార్యదర్శి నివేదికన నివేదికను గడ్డం అంకయ్య ప్రవేశపెట్టారు. నివేదికపై సభ్యులందరూ చర్చించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎం మోహన్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ సాధనకై తక్షణమే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ తక్షణమే కంటైనర్ టెర్మినల్ సాధన కోసం పోరాడాలని, మత్స్య కార్యతర ప్యాకేజీ బ్యాలెన్స్ పై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

మండల కార్యదర్శిగా గడ్డం అంకయ్య

మహాసభ అనంతరం మండల నూతన కమిటీని ఎనిమిది మందితో ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గడ్డం అంకయ్యను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సభ్యులుగా గోగుల శ్రీనివాసులు, పట్టప జయరామయ్య, నక్క శ్యాంప్రసాద్, షేక్ మస్తాన్ షా, కలూర్తి నాగరాజు, దుంపల ఏడుకొండలు, గోడ భాస్కర్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆహ్వానితులుగా బ్రహ్మదేవి మోహన్ రావు, నక్క రాధయ్య, చేవూరు మల్లికార్జునలను ఎన్నుకున్నారు.

గడ్డం అంకయ్య

నెల్లూరు నగరంలో..

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం
కొనసాగుతున్న సిపిఎం ప్రజా పోరు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం నగర, రూరల్ కమిటీల నాయకులు విమర్శించారు. ఆదివారం నగరంలోని 53,54 డివిజన్ల పరిధిలోని వెంకటేశ్వరపురం, భగత్‌సింగ్ కాలనీ, సత్య నారాయణ పురం, వైకుంఠపురం, జాకీర్‌హుస్సేన్ నగర్,రాజీవ్ గాంధీ కాలనీ తదితర ప్రాంతాల్లో సిపిఎం నగర కమిటీ కార్యదర్శి కత్తి శ్రీనివాసుల ఆధ్వర్యంలో ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజన్ మహాత్మగాంధీ నగర్ ప్రాంతంలో ,31వ డివిజన్ రామకోటయ్యనగర్ ప్రాంతంలో ఆయా డివిజన్ శాఖ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన హామీలల్లో ప్రధానమైన నిరుద్యోగ భృతి అమలు చేయాలని, స్థానిక సమస్యలైన పెన్నా నది పరివాహక ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, వెంకటేశ్వరపురం, భగత్‌సింగ్ కాలనీ, సత్యనారాయణ పురం, వైకుఠపురం తదితర ప్రాంతాల్లో నివాసాలకు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, షేక్ మస్తాన్‌బీ,ఆర్ శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బి.పి.నరసింహా, అల్లంపాటి శ్రీనివాసులరెడ్డి, కత్తి పద్మా, జాఫర్, మూలం ప్రసాద్, చిరంజీవి, ఏమేలు, చెంగయ్య, శాఖ కార్యదర్శులు కరిముల్లా, గడ్డం శ్రీనివాసులరెడ్డి, ఎస్‌కె రఫీ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీనగర్ ప్రాంతంలో .. అధిక ధరలను తగ్గించాలని యువతకు ఉద్యోగాలు కల్పించాలని, కష్ణపట్నం పోర్టు టెర్మినల్ కారిడార్ను తిరిగి ప్రారంభించాలని, ప్రజా సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య రూరల్ కమిటీ సభ్యులు సయ్యద్ రఫీ అహ్మద్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు సిపిఎం పార్టీ గాంధీ నగర్ శాఖ కార్యదర్శి షేక్ జావిద్ సిపిఎం పార్టీ నాయకులు షేక్ అహ్మద్ పోలయ్య తిమ్మయ్య నజీర్ పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్లో..

రామకోటయ్యనగర్.. స్థానిక 31వ డివిజన్ ప్రాంతంలోని రామకోటయ్య నగర్‌లో ఆదివారం స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్య పరిష్కారం చూపించాలంటూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుఊత 31 డివిజన్ రామ కోటయ్య నగర్ లో గత ప్రభుత్వం రామ కోటయ్య నగర్ మెయిన్ రోడ్డు పూర్తిగా వేయకుండా కొంతవరకు వేసి అర్ధాంతరంగా నిలిపివేసిందన్నారు. నిలిపిన రోడ్డు మిగతా పనులు వెంటనే వేయాలని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండ ప్రసాద్ సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు బి నాగేశ్వర్ రెడ్డి 31 డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి మల్లా సుధాకర్ ,పార్టీ సభ్యులు జబ్బర్ ,మున్వర్ ,సుభాని, మాదాసు ముత్యాలు, జి మల్లికార్జున, సుబ్రహ్మణ్యం ,మా భాష ,రమణారెడ్డి ,ఎస్ కే ఖాదర్బాషా ఉన్నారు.

ఇసుక లారీలు సీజ్

ప్రజాశక్తి-నెల్లూరు : అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు లారీలను,4 ఖాళీ టిప్పర్లను ఆదివారం సీజ్ చేశామని నెల్లూరు ఆర్డీవో అనూష ,రూరల్ డిఎస్ పి ఘట్టమనేని శ్రీనివాసరావు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ డి ఓ, డి.ఎస్.పి ఆద్వర్యంలో రెవెన్యు ,పోలీస్ సిబ్బంది శనివారం రాత్రి సమయంలో తనిఖీలు చేసినట్లు తెలిపారు. పొదలకూరు లో ఒక లారీని ,బుచ్చిరెడ్డిపాలెం లో ఒక లారీని, కోడవలూరు వద్ద రెండు ఇసుక లోడుతో ఉన్న 2 లారీలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ నాలుగు లారీలకు మైన్స్ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే నిమిత్తం మైన్స్ శాఖకు అప్పగించామన్నారు. పొట్టేపాలెం వద్ద ఇసుకలేని మరో 4 టిప్పర్ లను గుర్తించి స్వాధీనం చేసుకునక్నట్లు తెలిపారు.

పారదర్శకంగా 'ఉపాధి' పనులు చేపట్టాలి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

ఉపాధి పనుల్లో పారదర్శకత లోపించకుండా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ డబ్బులు సకాలంలో అందేలా చర్యలు తీసు కోవాలని కూలీలు కోరుతున్నారు. గుడ్లూరు మండలంలోని పూరేటిపల్లిలో ఉపాధి పనులు జరుగు తున్నాయి. ప్రస్తుతం ఆ గ్రామంలో చెరువులో పూడికతీత పనులు చేస్తున్నారు. ప్రతిరోజు ఈ పనులలో కూలీలు పాల్గొంటున్నారు.అయితే ఆ పనులను ఎలా చేస్తు న్నారు.. సిబ్బంది పర్యవేక్షిస్తున్నారా.. సమయపాలనలు పాటిస్తున్నారా.. పనులు పార దర్శకంగా జరుగుతున్నాయా లేదా అనేది సంబంధిత ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా పంట కాలువలు సైతం పూడి పోయి ఉన్నాయి. వాటిలో పూడికతీత పనులు చేపట్టి వినియోగంలోకి తేచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికే కొందరు రైతులు పూరేటిపల్లి గ్రామ పరిసరాల్లో ఉన్న వ్యవసాయ భూముల్లో వరి నారుమళ్లు వేసి ఉన్నారు. మరికొందరు రైతులు భూములను దున్నుకొని రాళ్లపాడు రిజర్వాయర్ నీటి కోసం ఎదురు చూస్తున్నారు. రాళ్లపాడు రిజర్వాయర్ నుంచి మండలానికి నీటిని సరఫరా చేసే కుడి కాలువ పూడి కతీత పనులు పూర్తి చేశారు. అయితే ఇంకా వరి నారుమళ్ల వేసుకునేందుకు నీరు విడుదల చేయలేదని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం రాళ్లపాడు రిజర్వాయర్‌లో 17 అడుగుల నీళ్ల ఉన్నప్పటికీ నారుమళ్లకు ఇంకా నీరు విడుదల చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ నిధులు పాదర్శకంగా జరిగేలా ప్రతి దశలోనూ పర్యవేక్షణచేసిసకాలంలో కూలీలకు డబ్బులు అందించాలని కోరుతున్నారు.

ఉపాధి పనులు జరుగుతున్న దృశ్యం (ఫైల్)

పశుపోషణకు చేయూత నివ్వాలి

వ్యవసాయ రంగంలో రైతులు నష్టపోకుండా ముందస్తు వర్షపాతాలను అంచనా వేసి వ్యవసాయ అధికారులు రైతులకు ఏయే పంటలను సాగు చేయాలనే అంశంలో రైతులకు స్పష్టమైన మార్గదర్శకాలను అందిస్తూ వ్యవసాయ రంగంలో రైతులను లాభసాటిగా ముందుకు తీసుకెళ్లాలని రైతులు కోరుతున్నారు. గ్రామాల్లో పశువులను పెంచుకుని పాల దిగుబడిని పెంచేందుకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విధానాల్లో రైతులకు అందజేయాలని కోరుతున్నారు .గొర్రెలు ,మేకలు ఇతర పెంపుడు జంతువులను పెంచుకునేందుకు అవసరమైన సబ్సిడీ విధానాలను రైతులకు తెలుపుతూ రైతు కుటుంబాలు ఆర్థికంగా గ్రామీణ స్థాయిలో బలపడేందుకు ప్రభుత్వ పథకాల ద్వారా అందే సబ్సిడీ విధానాలను వివరించాలని కోరుతున్నారు.

వేమిరెడ్డి దంపతులకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

కొనసాగిన లక్ష దీపోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని వి.ఆర్. సి మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు ఆదివారం విశేష చండీ హోమం, 501 మంది దంపతుల ఆధ్వర్యంలో సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి వ్రతం నిర్వహించారు. మైదానానికి చేరుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి- కోవూరుఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి దంపతులకు, కోటారెడ్డి దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష చండీ హోమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు వి.ఆర్.సి మైదానంలో అన్నదానం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

కష్ణపట్నం తీరానికి కొట్టుకొచ్చిన గల్లంతైన సురేష్ మృతదేహం

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండలం కో డూరు సముద్రతీరంలో ఈ నెల 9వ తేదీన గల్లంతైన కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఆత్మకూరు సురేష్ (45) మతదేహం ఆదివారం ముత్తుకూ రు మండలం కష్ణపట్నం సముద్ర తీరంలో లభ్యమైంది. సురేష్ కోడూరు బీచ్ లో గల్లంతయ్యాడు. ఓ ప్ర యివేట్ కాలేజీలో సెక్యూరిటీ గార్డు గా పనిచేసే సురేష్ శనివారం సెలవు కావడంతో భార్య, బిడ్డలతో కలిసి సర దాగా గడిపేందుకు బీచ్ కు వెళ్లాడు. సముద్ర స్నానం చేస్తున్న సురేష్ ను ఓ రాకాసి అల సముద్రంలోకి ఈడ్చుకెళ్లింది. కాగా కోడూరు సముద్ర తీరంలో గల్లంతు అయిన సురేష్ మతదేహం కష్ణపట్నం తీరంలో లభ్యమైంది. పోస్టు మార్టం నిమిత్తం పోలీసులు సురేష్ మతదేహాన్ని నెల్లూరు ప్రభుత్వ వై ద్య శాలకు తరలించారు. సురేష్మతదేహం పై పడి భార్యబిడ్డలు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్న దశ్యం అందరి హదయాలచి వేసింది. సురేష్ హ ఠాన్మరణంతో పోతిరెడ్డిపాళెంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

నేటి నుంచి 'ఆధార్' క్యాంప్‌లు

ప్రజాశక్తి - గూడ్లూరు రూరల్

ఈనెల 11వ తేదీ నుంచి గ్రామాల్లో ఆధార్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వెంకటేశ్వరరావు తెలిపారు. 11న బసిరెడ్డిపాలెం13న గుడ్లూరు 15న చిన్నలాటరీపలో చిన్నలాటరపీలో 17న చేవూరులో ఆధార్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్న అర్చకులు

మంత్రి 'ఆనం'కు ధన్యవాదాలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం అర్చకుల సమస్యలు పరిష్కరిస్తున్న కూటమి ప్రభుత్వానికి జిల్లా అర్చక సమాఖ్య ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం నగరంలోని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఆయన నివాసం వద్ద అర్చక సమాఖ్య నాయకులు కలిసి ధూపదీప నైవేద్య పథకాన్ని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రూ. 5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ పథకాన్ని అమలు చేసినందుకు కతజ్ఞతలు తెలిపారు. మంత్రి రామ నారాయణ రెడ్డి అర్చకులతో మాట్లాడుతూ అర్చకులకు ఇచ్చిన హామీలలో ఇప్పటికే అనేక హామీలు అమలు చేశామని ధూప దీప నైవేద్యాన్ని ఐదువేల నుంచి పదివేల పెంచామని, రూ. 50,000 ఆదాయం పైబడిన దేవాలయాల్లోని అర్చకులకు 15000 ఇచ్చే పథకాన్ని కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, అర్చక సమాఖ్య నాయకులు ఉదయగిరి వెంకట శేషాచార్యులు, గుడ్లూరు ఫణి కుమార్, వజ్జుల శ్రీనివాసులు, రామాయణం మణి, శ్రీశైలం శ్రీధర్, పారా శ్రీధర్, సత్యనారాయణ, బాల సుబ్రహ్మణ్యం, లోకా ప్రసాద్ ఉన్నారు.

ఘనంగా 'కాకాణి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు

మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు మాగుంట లే అవుట్‌లోని వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ముత్తుకూరు మండల కన్వీనర్ శ్రీ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, యువజన విభాగ నాయకులు దువ్వూరు తేజ రెడ్డి, అనంతరాజు శశిధర్, సీపారెడ్డి జానకిరామ్ రెడ్డి, పోలిరెడ్డి అనిల్ రెడ్డి, హర్షవ ర్ధన్ వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసిన అనంతరం మెగా రక్తదానంశిబిరం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించా రు. మండలంలోని అన్ని గ్రామాల నుండి యువత దాదాపు 1500 మంది పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో యువత భారీ ఎత్తున పాల్గొని 453 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్ వారు సేకరించారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

కులగణన చేపట్టాలి : బిఎస్‌పి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల జన గణనను చేపట్టాలని బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ నెల 12వ తేదీన కుల జన గణనన కోసం నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమానికి బిసిలను స మీకరించేందు కోసం ఆదివారం ఆయన తోటపల్లిగూ డూరు మండలంలో పర్యటించారు. ఇ స్కపాలెం గ్రామంలో జానకి ప్రసాద్ మాట్లాడుతూ కుల జానగణనతోనే వెనుకబడిన కులాలకు రాజకీయ పద వుల్లో న్యాయం జరుగు తుందన్నారు.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కులగణను నిర్వహించి బీసీలకు జనాభా ప్రాతిపదికన పార్ల మెంట్, అసెంబ్లీలో సీట్లు రిజర్వు చేయాలని జానకి ప్రసాద్ డిమాండ్ చేశారు. బిసిలకు ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డి మాండ్ చేశారు.బీఎస్పీ ప్రతినిధిలు, బీసీ సంఘాల ప్రతినిధులు పా ల్గొన్నారు.

జానకమి ప్రసాద్

మినీ స్టేడియం నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి-కావలి : అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కావలి పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణానికి త్వరలో చర్యలు చేపడుతున్నట్లు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. ఆదివారం కావలిలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీకి చెందిన నెట్ సెంటర్‌ను శాప్ ఛైర్మన్ అనిమిని రవికుమార్ నాయుడు, ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి సందర్శించారు. ముందుగా ఎంఎల్‌ఎ కార్యాలయానికి విచ్చేసిన ఛైర్మన్‌కు స్థానిక ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఘనంగా సత్కరించారు. మినీ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, ప్రణాళికలను శాప్ ఛైర్మన్‌కు ఎంఎల్‌ఎ వివరించారు. స్టేడియంను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కావలి క్రీడాప్రాంగణం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేపడుతున్నామని తెలిపారు. ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో త్వరలో మల్టీపర్పస్ మినీ స్టేడియం నిర్మాణాలను పూర్తి చేస్తామని తెలిపారు. "ఖేలో ఇండియా" ద్వారా నిధులు సమకూరుస్తామని, ప్రతి క్రీడాకారుడికి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. 40శాతం నుండి 90శాతం వరకూ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. 2019లో వైసిపి హయాంలో క్రీడారంగానికి గ్రహణం పట్టిందని విమర్శించారు. కెపిటి భవనాలు, స్టేడియం నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని అన్నారు. ఇప్పుడు టిడిపి అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో క్రీడారంగానికి పూర్వవైభవం రానున్నదని, రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిపోయిన అన్ని కెపిటిలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమం అనంతరం కావలి ఎంఎల్‌ఎ స్వీయ నిధులతో నిర్మించిన 100 అడుగుల ఎత్తులోని జాతీయ జెండా, 'ఐ లవ్ కావలి' సెల్ఫీ పాయింట్‌ను శాప్ ఛైర్మన్ సందర్శించి, ఎంఎల్‌ఎతో సెల్ఫీ ఫొటో దిగారు. మహానీయుల చిత్రపటాల గ్యాలరీ, ఇప్పటి వరకు కావలి నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన వారి ఫొటోలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూరావు, రాష్ట్ర ఐటిడిపి మల్లిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్, తటవర్తి వాసు, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, సిద్ధు, క్రీడాకారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి చర్యలు

మాట్లాడుతున్న మంత్రి ఆనం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో 214 మంది రైతులకు రూ.2.55 కోట్ల విలువైన డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలను రూ. 1.96 కోట్ల ప్రభుత్వ రాయితీతో మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా డ్రిప్ పరికరాలు కలిగిన వాహనాలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. తొలుత రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారు పొందిన పరికరాల వివరం, ప్రభుత్వం చెల్లించిన రాయితీ వివరాలు మంత్రి తెలుసుకున్నారు. మంత్రి చొరవతో పెద్దఎత్తున పరికరాలను రాయితీతో అందజేసిన సిఎం చంద్రబాబు నాయుడుకు అన్నదాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేసి రైతాంగాన్ని విస్మరించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నప్పటికీ రైతుల గురించి పట్టించుకోలేదన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత లాభసాటిగా చేసేందుకు రైతాంగానికి అన్ని విధాల అండగా ఉంటూ పెద్దఎత్తున రాయితీపై పరికరాలను అందజేస్తున్నామని అన్నారు. ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని మంత్రి అన్నారు. రైతు పక్షపాతిగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు నాయుడుకు రైతులందరి తరఫున మంత్రి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆసక్తి ఉన్న ప్రతిఒక్క రైతుకు కూడా పెద్దఎత్తున సబ్సిడీతో వ్యవసాయానికి అవసరమైన పరికరాలను అందించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ వెంకటరమణమ్మ, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి పావని, పలువురు నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వసతి గృహం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని ఎస్‌సి బాలుర వసతి కేంద్రం కూలేందుకు సిద్ధంగా ఉంది. భవనం స్లాబ్ పెచ్చులూడి శిథిలావస్థకు చేరింది. వసతి గృహంలో 8, 9, 10వ తరగతులకు చెందిన సుమారు 50మంది విద్యార్థులున్నారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. గతంలో భవనానికి తాత్కాలిక మరమ్మతులు కోసం నిధులు మంజూరు అయినా గుత్తేదారు అరకొర పనులు చేయడంతో శిథిలావస్థకు చేరుకుంది. వసతి గృహంలో విద్యుత్ సమస్యతో పాటు మరుగుదొడ్లు పనిచేయడం లేదు. జాతీయ రహదారి పక్కనే ఉండడంతో వాహనాల రాకపోకల సమయంలో శబ్దాల వల్ల పెచ్చులూడి పడుతున్నాయి. వర్షాకాలం ప్రతి గది స్లాబ్ నుండి నీళ్లు కారుతూ ఉండడం వల్ల విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. జీవితం హాస్టల్లో చదువుకున్న పూర్వ విద్యార్థి జనసేన యువ నాయకులు గోతం నరేష్, వినీత్ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రయివేట్ భవనంలోకి విద్యార్థులను తరలించాలని ప్రతిపాదనలు జిల్లాస్థాయి అధికారుల నుండి ఎటువంటి స్పందన రాలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులను ప్రయివేట్ భవనంలోకి తరలించి శిథిలావస్థకు చేరుకున్న వసతి గృహానికి మరమ్మతులు లేదా నూతన భవన నిర్మాణం చేపట్టాలని కోరారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-కావలి : కావలి 16వ వార్డ్ ముసునూరు దివ్యాంగుల కాలనీకి పోయే రోడ్డులో విపరీతంగా గుంతలు పడి సైకిల్ మూడు చక్రాలవాహనాలు విపరీతంగా డ్యామేజ్ అవుతుండడం వల్ల దివ్యాంగులు ఆదివారం అనుకొని అక్కడక్కడ కొన్నిచోట్ల పెద్ద గుంతలను పూడ్చే పని చేపట్టారు. దివ్యాంగుల నాయకుడు మండవ వెంకటరావు చైతన్య రథం. వాహనం వారానికి రెండు మూడు సార్లు ఈ రోడ్డుపై ఇరికి ఇబ్బంది పెడుతుంది. పడిపోతుంది. అదేవిధంగా మా భాషా, శ్రీను వెంకటేశ్వర్లు, బాషా, ప్రభాకర్ రాజు మొదలగు వారిని కూడా దెబ్బతినడం వల్ల స్వచ్ఛందంగా గుంతలు పూడ్చుకున్నాము. త్వరగా మున్సిపాలిటీ అధికారులు స్పందించి వారి కాలనీకి రోడ్డు వేయాలని టిడిపి వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కావలి వికలాంగుల కాలనీ ప్రెసిడెంట్ మండవ వెంకట్రావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పోటీలకు సిద్ధంగా వ్యవసాయ విద్యార్థులు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ జరగబోయే పోటీలకు మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు సిద్ధమవుతున్నట్లు కళాశాల అసోసియేట్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ రెండవ మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ చదువుచున్న వ్యవసాయ విద్యార్థులు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎస్ వి అగ్రికల్చర్ కాలేజ్ తిరుపతిలో నిర్వహించే ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ గేమ్స్ అండ్ లిటరరీ మీట్ 2024 -25 సంవత్సరానికి జరుగు వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ మొదలగు ఈవెంట్లలో 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులపాటు జరగబోయే ఆటలలో పాల్గొంటారన్నారు. 22మంది వ్యవసాయ విద్యార్థులతో పాటు తమ అధ్యాపక సిబ్బంది డాక్టర్ దుర్గాప్రసాద్, రమణ పాల్గొంటారని తెలిపారు. ముందుగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి ఈ కార్యక్రమాన్ని కళాశాల ఆవరణలో జెండాఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థుల సలహాదారులు అధికారి డాక్టర్ డి.గోవిందకృష్ణ, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ డాక్టర్ జి రమేష్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

గుండె వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-వింజమూరు : స్థానిక మాతీదాసు ఆసుపత్రిలో ఆదివారం గుండె నిపుణుల పై అవగాహన శిబిరం నిర్వహించారు. కిమ్స్ గుండె వ్యాధుల వైద్య నిపుణులు నారాయణరావు గుండె వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు చర్యలు గురించి శిబిరానికి హాజరైన రోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు డి ఎం హెచ్ ఓ డా.కామ్ లామణి వైద్య సిబ్బంది పి. కిషోర్ మల్లి జయరాజ్ హెప్సి బా తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ సేవాట్రస్ట్‌తో కార్పొరేట్ వైద్యం

జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.వి.సుధీర్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలందరికీ కార్పొరేట్ వైద్య సేవలందించాలన్న సంకల్పంతో, ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించే విధంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన ఆయా ప్రభుత్వాలకు అనుకూలంగా ఈ ఆరోగ్య శ్రీ పథకం పేరు రూపాంతరం చెందుతు ప్రజలకు వైద్యసేవలందిస్తోంది. టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పథకం పేరు ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టుగా పేరును మార్చు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఎన్‌టిఆర్ వైద్య సేవ స్కీమ్ పేరున ప్రజలకు రూ.25లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలందిస్తామని ప్రకటన చేశారు. ఈ క్రమంలో ఈ పథకం ద్వారా జిల్లా ప్రజలు ఎంతమంది లబ్ధిపొందుతున్నారు. ఎన్ని వైద్యశాలల్లో కార్పొరేట్ వైద్యం ప్రజలకు అందిస్తున్నారో జిల్లా కోఆర్డినేటర్ డాక్టరు ఎన్.వి.సుధీర్ కుమార్ మాటల్లో..



ఇంటర్వ్యూ

ప్రశ్న. జిల్లావ్యాప్తంగా ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించేందుకు ఎన్ని ఆసుపత్రులు ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టు నుంచి అనుమతి పొంది ఉన్నాయి. ప్రభుత్వ వైద్యశాలలు ఎన్ని.. ప్రయివేట్ వైద్యశాలలు ఎన్ని .. ఎన్ని లక్షల వరకు నగదు రహిత వైద్యసేవలు అందిస్తున్నారు..?

జవాబు. ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టు నుంచి అర్హత కలిగిన (ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టు) కార్డులున్న ప్రజలందరికీ కార్పోరేట్ వైద్యసేవలందించేందుకు జిల్లాలో 132 వైద్యశాలలు అనుమతి పొంది ఉన్నాయి. జిల్లాలోని ప్రభుత్వ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 53, సిహెచ్‌సి-10, ఏరియా వైద్యశాలలు రెండు, ఆత్మకూరులోని జిల్లా వైద్యశాల, నగరంలోని జిజిహెచ్, ప్రయివేట్ వైద్యశాలలు నగరంలోని నారాయణ, మెడికవర్, అరవింద్ కిడ్నీ సెంటర్, రెయిన్‌బో, అనసూయ, ఎస్‌టి జోసెఫ్ వంటి ప్రముఖమైన 65 ఆసుపత్రులు అనుమతులు పొంది ఉన్నాయి. ప్రయివేట్ వైద్యశాలల్లో దంత వైద్యశాలలు సైతం ఉన్నాయి.

ప్రశ్న. ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టు (ఆరోగ్య శ్రీ) కార్డు లేని వారు, కార్డు ఉన్నప్పటికీ పేర్లు నమోదు కాని వారు ఈ తరహా వైద్యసేవలు పొందాలంటే ఎవరని సంప్రదించాలి, ఎటువంటి అనుమతులు పొందాలి..?

జవాబు. తెల్ల రెషన్ కార్డు ఉండి, ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్టు (ఆరోగ్య శ్రీ) కార్డు లేకపోయినా, కార్డు ఉండి పేర్లు నమోదు కాకపోయినా అత్యవసర వైద్యసేవలు పొందేందుకు జిల్లా కార్యాలయ అధికారులను సంప్రదిస్తే సమస్యను ట్రస్టు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సిఎంసిఒ కార్డును తాత్కాలికంగా కేటాయించి వైద్య చికిత్సలు పొందేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. ఈ కార్డు కేవలం వారం రోజులు మాత్రమే పనిచేస్తుంది. బాధితులు రూ.5లక్షల వరకు నగదు రహిత వైద్యసేవలు పొందవచ్చును.

ప్రశ్న. ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఎన్‌టిఆర్ వైద్య సేవా స్కీమ్ పేరున ప్రజలకు రూ.25లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలందిస్తామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటన చేసినట్లు సోషల్ మీడియాలో కథనాలు చక్కర్లు కొట్టాయి. ఈ ప్రకటన నిజమేనా..?

జవాబు. ఎన్‌టిఆర్ వైద్య సేవా స్కీమ్‌లో రూ.25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న దానిపై ట్రస్టు ప్రధాన కార్యాలయం నుంచి జిల్లా కేంద్రానికి ఎటువంటి ప్రకటన అందలేదు. ప్రస్తుతం రూ.5లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలందిస్తున్నాం.

ప్రశ్న. ఎన్‌టిఆర్ వైద్య సేవా స్కీమ్‌లో చికిత్సలు తీసుకొనే సమయంలో ఆయా వైద్యశాలల సిబ్బంది వివిధ పరీక్షలు నిర్వహించాలన్న పేరుతో రాష్ట్ర కేంద్రం నుంచి అనుమతి వచ్చేందుకు ఆలస్యం అవుతుందని భయాందోళనలకు గురిచేసి ప్రజల నుంచి నగదు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలపై మీ స్పందన ఏమిటీ..?

జవాబు. ఎన్‌టిఆర్ వైద్య సేవా స్కీమ్‌లో వైద్య చికిత్సలు తీసుకుంటున్న ఏవరైనా వైద్య పరీక్షలకు, ఎక్స్‌రేలకు, ల్యాబ్ టెస్టులకు ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదు. ఏ ఆసుపత్రి యాజమాన్యం అయినా ఈ తరహాల వసూళ్లకు పాల్పడి ప్రజల నుంచి నగదు వసూళ్ళు చేస్తే, చికిత్సలు తీసుకున్న వారు పూర్తిగా కోలుకున్న అనంతరం ఇంటికి వెళ్లే సమయానికి తీసుకున్న నగదు తిరిగి చెల్లిస్తారు. వైద్య సేవలందించే సమయంలో ఆయా ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది రోగిపై, వారి కుటుంబ సభ్యులపై ఏ విధంగా వ్యవహరించారో.. ఏమైనా ఇబ్బంది కలిగించారా అనే అంశాలపై ఎన్‌టిఆర్ వైద్య సేవా స్కీంలో చికిత్సలు తీసుకున్న వారికి 15 రోజుల తరు వాత రాష్ట్ర ప్రధాన కార్యాలయం సిబ్బంది విచారణ ఉంటుంది. వైద్య చికిత్సలు తీసుకున్న వారిపై వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది వ్యవహరించిన తీరు, నగదు తీసుకోవడం అంశాలపై సమాచారం తెలుసుకుంటారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మతోన్మాద బిజెపిని సాగనంపాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-ఉదయగిరి : కేంద్రంలోని మతోన్మాద బిజెపిని సాగనంపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఉదయగిరి, సీతారాంపురం, వరికుంటపాడు ప్రాంతీయ ప్రథమ మహాసభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగిస్తూ బిజెపి దేశ ప్రజల మధ్యన మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ సమాజాన్ని చీల్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. మతోన్మాద శక్తులను తరిమి కొట్టి సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాబోవు రోజుల్లో లౌకిక వాదులను కూడగట్టేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. జమిలీ ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఈ ఎన్నికలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలతో కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. అనంతరం నూతన ప్రాంతీయ కార్యదర్శిగా పదిమంది సభ్యులతో కార్యదర్శిగా కోడె రమణయ్యను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. పదిమంది సభ్యులతో కూడిన ప్రాంతీయ కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు ఆహ్వానితులను ఒక కోఆప్షన్‌ను ఎన్నుకున్నారు. ముందుగా కార్యాలయం ఎదుట నూతన సిపిఎం జెండాను ఆవిష్కరించి పార్టీ అమరులకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మూలి వెంగయ్య, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, ఎంపిటిసి కాకు విజయ, ఉదయగిరి, సీతారాంపురం, వరికుంట పాడు, మండలాల శాఖ కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

నాగభూషణంకు బెస్ట్ టీచర్ అవార్డు

ప్రజాశక్తి-కొడవలూరు

నెల్లూరు జిల్లా బెస్ట్ టీచర్ అవార్డుకు గుంజి నాగభూషణం ఆదివారం ఎంపికయ్యారు. ఆయన కొడవలూరు మండలం గండవరం జిల్లా ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆయన హిందీ సబ్జెక్టులో ప్రావీణ్యం పొంది దానిని విద్యార్థులకు బోధించడంలో అగ్రగన్యుడు. హిందీ అంటే భయం లేకుండా విద్యార్థులను ప్రేమిస్తూ పాఠాలు బోధించడంలో నైపుణ్యం సంపాదించి అటు విద్యార్థులు ఇటు విద్యార్థి తల్లిదండ్రులు, ప్రజల మన్ననలు పొందిన ఉపాధ్యాయుడని తోటి ఉపాధ్యాయులు కొనియడారు. ఆయనకు నెల్లూరు జిల్లా బెస్ట్ టీచర్స్ అవార్డు దక్కటంపై గండవరం హైస్కూల్ హెడ్‌మాస్టర్, తోటి ఉపాధ్యాయులు, అభిమానులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ మోహన్ రెడ్డి మృతి

- ఉచిత వైద్య సేవలందించిన వ్యక్తిగా సుపరిచితులు

ప్రజాశక్తి-కావలి

గత రెండు దశాబ్దాలుగా కావలి చుట్టుపక్కల దాదాపు 50 గ్రామాల పేద రైతులు, రైతు కూలీలకు ఉచితంగా పాము, తేలు కాటుకు ఉచిత వైద్యం అందిస్తున్న మూలంరెడ్డి మోహన్ రెడ్డి(70) శనివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆదివారం అయన అంత్యక్రియలు జరిగాయి. అశ్వని చారిటబుల్ ట్రస్ట్ అందించిన తేలు కాటు, హోమియో కిట్‌తో వైద్యం ప్రారంభించిన మోహన్ రెడ్డి, తనసొంత ప్రయోగాలతో విషపు సర్పాల కాటుకు కూడా వైద్యం చేయడం ప్రారంభించి విజయం సాధించారు. పొలాలలో, అటవీ ప్రాంతాలలో ఎవరైనా పేదలు పాముకాటుకు, తేలు కాటుకు గురైతే, అల్లోపతి వైద్యం చేయించుకోలేని పేదలు కావలి పట్టణం, సంకులవారితోట వారి ఇంటికి తీసుకువచ్చి వైద్యం చేయించుకునేవారు. తన ఇంటినే వైద్యాశాలగా మార్చిన మోహనరెడ్డి దాదాపు 50వేల మందికి పైగా ప్రాణాలు కాపాడారు. మోహన్ రెడ్డి మరణవార్త తెలిసిన పలువురు మోహన్ రెడ్డి తమ ప్రాణాలను కాపాడిన వైనం తెలుపుతూ రోధించారు. మోహన్ రెడ్డి భౌతికకాయాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకరనాయుడు, సామాజిక కార్యకర్తలు కూనం తాతిరెడ్డి, మాలకొండారెడ్డి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, ప్రసన్నాంజనేయులు, రాజకీయ ప్రముఖులు దర్శించి నివాళులర్పించారు. అశ్వని చారిటబుల్ ట్రస్ట్ అధినేత బచ్చు సుబ్బారావు సతీసమేతంగా మోహనరెడ్డి ఇంటికి వచ్చి అభినందించారని వివరించారు. మోహన్ రెడ్డి మృతిపై నాయుడుపేట డిఎస్‌పి చెంచుబాబు, కావలి రెండవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు తమ సంతాపం తెలియజేశారు. కాగా ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు.

దుకాణాలపై దూసుకెళ్లిన టిప్పర్

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఇసుక టిప్పర్ అదుపుతప్పి దుకాణాలపై దూసుకెళ్లిన సంఘటన ఆదివారం మండలంలోని భోగ్యంవారి పల్లి జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తిమ్మారెడ్డిపల్లి గ్రామం నుండి జాతీయ రహదారి ఎక్కుతుండగా దుత్తలూరు నుంచి చీమకుర్తికి వేగంగా వెళుతున్న ఇసుక టిప్పర్ కారును తప్పించబోయి దుకాణాల వైపు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ దుకాణం పూర్తిగా ధ్వంసం అయింది. ప్రమాదం జరగడంతో డ్రైవర్ పరారయ్యారు. ఆదివారం కావడంతో దుకాణాలు మూసి వేయడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాన్ని స్టేషన్‌కు తరలించి వివరాలు సేకరిస్తున్నారు.

పలుచోట్ల 'ప్రజాపోరుయాత్ర'

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి

సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు బస్టాండ్ సెంటర్లో ప్రజా సమస్యలపై ప్రజాపోరు కరపత్రాలను నూతన మండల కార్యదర్శి కోడె రమణయ్య ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 14న తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఫిబ్రవరిలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో వెలగొండ ప్రాజెక్ట్ అందులో అంతర్భాగమైన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ సీతారాం సాగర్ రిజర్వాయర్‌కు బడ్జెట్లో నిధులు కేటాయించి ఈ ప్రాంత వలసలను ఆపి సాగు, తాగునీరు అందించాలన్నారు. అలాగే విద్యుత్తు ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వ భరించాలని ఉచిత ఇసుకను అమలు చేయాలన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువులతో నియంత్రించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగ భృతిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెట్టప్రాంత యువత ఉద్యోగులు వలసలు నివారణకు ఫ్యాక్టరీలు నిర్మించాలన్నారు. విశాఖపట్నం ప్రయివేటీకరణ ఉద్యోగుల తొలగింపును విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్, మూలి వెంగయ్య, రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య, ఎంపిటిసి కాకు విజయ, పార్టీ సభ్యులు కామాక్షమ్మ, దుత్తలూరు ప్రాంతీయ కార్యదర్శి మల్లికార్జున, భాస్కర్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

కోవూరులో...

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పోతిరెడ్డి పాలెం, శ్రీనివాసపురం, వారది సెంటర్, సాల్ చింతల, స్టౌబీడీ కాలనీ ప్రాంతాల్లో ఆదివారం సిపిఎం ప్రజాపోరుయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండవరపు బుజ్జయ్య మాట్లాడారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, పెద్దన్న, సర్దార్, బాబు, రమేష్, ఆఫ్రోజ్, విజయ్, దయాకర్, మల్లికార్జునరెడ్డి, కాలేషా, మోహన్, మణి, రమణయ్య, మహేష్, హరి, సురేష్, ఫాతిమా, రత్నమ్మ, చాన్‌భాషా, లీలమ్మ, తిరుపతి, గోవర్ధన్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : ప్రజా సమస్యలపై ప్రజాపోరు కరపత్రాన్ని కొడవలూరు మండలం



కొడవలూరులో..

యల్లాయపాలెం గ్రామంలో ఆదివారం నాడు సిపిఎం నాయకులు ఇంటింటికి తిరిగి అందజేశారు. సిపిఎం ఆధ్వర్యంలో 14న నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు భూలోకం కాంతారావు, ఎస్.కె.మా భాషా, అఖిల భారత మహిళా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు బెల్లంకొండ.నాగమ్మ కోరారు.



కావలిలో..

ప్రజాశక్తి-కావలి : సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజాపోరులో భాగంగా మూడో రోజైన ఆదివారం 18వ వార్డులో ముస్లిం కాలనీ, గిరిజన సంఘం, బీసీకాలనీ, శివాలయం రోడ్డు ఏరియాలలో కరపత్రాలను పంచుతూ సిపిఎం నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, జి.మధుసూదన్ రావు, బి.కృష్ణయ్య మాట్లాడారు. గత కొద్ది రోజుల నుండి నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తక్షణమే వాటి ధరలను నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టిపి గూడూరులో..

ప్రజాశక్తి - తోటపల్లిగూడూరు : ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాపోరు ధ్యేయం అని సిపిఎం శాఖ కార్యదర్శి మారు బోయిన రాజా పేర్కొన్నారు. ఆదివారం తోటపల్లిగూడూరు మండలం నరుకూరు సెంటర్లో ప్రజా పోరు కార్యక్రమాన్ని రాజా ఆధ్వర్యంలో ప్రారంభించారు. సిపిఎం టిపి గూడూరు మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మారుబోయిన రాజా, సిపిఎం సీనియర్ నాయకులు వేగూరు వెంకయ్య, ఆటో యూనియన్ కార్యదర్శి ఎ.గోపి మాట్లాడారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి అన్నం పుట్టయ్య, గూడ్స్ షెడ్ ముఠా వర్కర్ అశోక్, రోడ్డు మార్జిన వ్యాపా రస్తులు జయమ్మ, కంది పాటి రమ ణమ్మ, అజ్జ ప్రభావతమ్మ, కమిటీ సభ్యులు మనోహర్, శీను, బాబు, మల్లికార్జున పాల్గొన్నారు.

గుడ్లూరులో..

ప్రజాశక్తి -గుడ్లూరు : సిపిఎం ప్రజాపోరు గుడ్లూరు లోని గిరిజన గంధర్వ కాలనీలో ఆదివారం జరిగింది. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సమస్యలపై సిపిఎం మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో మద్దిశెట్టి జాలయ్య, ఈ మల్లికార్జున, పాలకుర్తి నాగేశ్వరరావు, చలంచర్ల రంగయ్య , కోమరగిరి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, కొమరగిరి లక్ష్మీకాంతమ్మ, కోటమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : అధిక ధరలు నిరుద్యోగ సమస్య, జమిలీ ఎన్నికలు, దళితులపై దాడులు, మహిళలు చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెం గ్రామం నుండి ప్రజాపోరుయాత్ర ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు పొట్టేపాలెం చంద్రమౌళి జెండా ఊపి పోరుయాత్రను ప్రారంభించి ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కొండ్లపూడి సంఘం, దేవరపాలెం, ములుమూడి, గొల్ల కందుకూరు, సజ్జాపురం వరకు కొనసాగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాల్, అల్లాడి గోపాల్, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, మండల కమిటీ సభ్యులు ఎంవి రమణ, అట్లా అనిల్, ముత్యాల నాగయ్య, పాదర్తి మస్తానయ్య, జి వెంకటేశ్వర్లు, బాలు, ఆదిశేషయ్య, వెంకట రమణయ్య, పలిగల రమణయ్య, తదితరులున్నారు.

యుటిఎఫ్ సర్ణోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలో ఎపి ఐక్య ఉపాధ్యాయ సంఘం స్వర్ణోత్సవ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వర్ణోత్సవాల సందర్భంగా గతంలో పనిచేసిన అధ్యక్షులు, కార్యదర్శులకు ఈ సందర్భంగా వారిని స్మరించుకున్నారు. గతంలో ఉపాధ్యాయులు సైకిల్‌పై గ్రామగ్రామాన తిరుగుతూ, ఉద్యమాన్ని ముందుకు నడిపారని తెలిపారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఒకటి, రెండు తేదీలలోనే జీతాలు చెల్లిస్తున్నట్లు, నిరుద్యోగులకు డిఎస్‌సి ప్రకటించారన్నారు. ఆ దిశగా టెట్ నిర్వహణ కూడా జరిగిందని, అదేవిధంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కుల మత విభేదాలు లేకుండా ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేసేది కేవలం ఉపాధ్యాయ ఫెడరేషన్ అని సీనియర్ ఉపాధ్యాయులు, విశ్రాంతి ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. రిటైర్డ్ ఉద్యోగి బడుగు శ్రీనివాసులు మాట్లాడుతూ మండల మహాసభ జరుగుతుందంటే కనీసం వందకు పైగా ఉపాధ్యాయులు ముఖ్యంగా మహిళలు ఎక్కువ సంఖ్యలు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఒక ఉపాధ్యాయుడు ఒక సంఘంలోనే ఉండాలని, ఇతర సంఘంలో చేరకూడదని అలా ఉన్నప్పుడే సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ఎపి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు మౌలాలి మాట్లాడుతూ జెడ్‌పిహెచ్ స్కూల్లో మాదిరిగానే ఎపి మోడల్ స్కూల్ సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయాలని యూనియన్ నాయకులకు విన్నవించారు. ఖాజా రహమతుల్లా టీచర్ మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన యుటిఎఫ్ వార్షిక బడ్జెట్ను

ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

వివరిస్తూ జిల్లాలో జరిగిన మహాసభలకు 14 మంది హాజరయ్యారని, పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని కొనసాగించామని, ఆత్మకూరు, బుచ్చి మహాసభలకు యూనియన్ నాయకులు హాజరయ్యారని, రిటైర్డ్ అయిన సెప్టెంబర్ 5న బి పెద్దలయ్య, రాగయ్య, నాయబ్, తదితరులను సన్మానించినట్లు తెలియజేశారు. మరణించిన ఉద్యోగ కుటుంబాల సంక్షేమానికి రూ.1,25,000 విరాళాలు వచ్చినా, ఇప్పటివరకు 152 మంది సభ్యులకు ఈ మొత్తాన్ని అందించామని, మరో నలుగురికి త్వరలో అందించబోతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎ.మురళీధర్ రావు, ఆత్మకూరు యుటిఎఫ్ నాయకులు బి.శివప్రసాద్, అనంతసాగరం యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శులు, అధ్యక్షులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి.శ్రీనివాసులు, ఎం నాయబ్, పి శ్రీనివాసులు, ఎస్‌కె సాదిక్ హుస్సేన్, తదితరులు హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎస్‌డి ఖాజా రహమతుల్లా, కోశాధికారి ఫయాజ్ అలీ, గౌరవ అధ్యక్షులుగా షేక్ జిలాని పాషా, అధ్యక్షులుగా కె వి వరప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు ఈ శ్రీనివాసులు, ఆర్.యశోదమ్మ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆదివారం ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పేద పిల్లలను సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవీ లత దంపతులకు, డాక్టర్ పి పద్మజకి, డాక్టర్ పార్థసారథి రాజు -డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ పి శ్రీధర్ - డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు, యమ్.నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

వినియోగదారులకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, వినియోగదారులకు రక్షణ కల్పించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి, చట్టాలను పటిష్టంగా అమలు చేసి వినియోగదారులను రక్షణ కల్పించాలని కోరారు.

600మందికి అన్నదానం

ప్రజాశక్తి-కావలి : బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో 11వ కార్తీక వన సమారాధన ఆదివారం ముసునూరులోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం జరిగింది. పది గంటల నుండి నుండి 12 30 గంటల వరకు శివ పార్వతి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో సుమారుగా 600 మందికి భోజన ఏర్పాటు చేశారు. జిల్లా బ్రాహ్మణ సంఘాల ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

డాక్యుమెంటు పోయినది

చిన్నప్పరెడ్డి మహేష్‌చంద్రకుమార్‌రెడ్డి, తండ్రి వెంకటరామిరెడ్డి అడ్వకేట్, ప్లాట్ నెం.402, ఎ బ్లాక్, బాలాజీహైట్స్ అపార్ట్‌మెంట్, సరస్వతినగర్, నెల్లూరు. నేను తేది 8-9-2024న నా ఒరిజినల్ రిజిష్టర్ డాక్యుమెంటు నెంబర్ 14180/2004న నా ఇంటి వద్ద బాలాజీ హైట్స్ అపార్ట్‌మెంట్ నుండి పోవుచుండుగా పోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టర్ డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికము పొందగలరు.

చిన్నప్పరెడ్డి మహేష్‌చంద్రకుమార్‌రెడ్డి
తండ్రి వెంకటరామిరెడ్డి అడ్వకేట్,
ప్లాట్ నెం.402, ఎ బ్లాక్,
బాలాజీహైట్స్ అపార్ట్‌మెంట్, సరస్వతినగర్, నెల్లూరు
సెల్ నెం : 6304878931.